సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

మహ్మదాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస

- ఎంపీపీ లకావత్ మానస
- పలు గ్రామాల్లో నాయకుల ప్రచారం

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 23 : హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితెల సతీశ్‌కుమార్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. గురువారం మండలంలోని మహ్మదాపూర్, భల్లూనాయక్‌తండా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సతీశ్ కుమార్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల కండ్లలో ఆనందం కనబడుతురన్నదన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్లు అందిస్తూ వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. మూడోసారి ప్రజలందరూ కారు గుర్తుకే ఓటు వేసి సతీశ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగం మదన్‌మోహన్, ఎంపీటీసీ పిట్టల నవ్య, గిరిజన సంఘాల నాయకులు లకావత్ తిరుపతినాయక్, సత్యం నాయక్, రాజునాయక్, నాయకులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ పట్టణం 7వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి

ఎమ్మెల్యేను మరోసారి ఆశీర్వదించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 23 : హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను ఆశీర్వదించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనకబడిన హుస్నాబాద్ పట్టణాన్ని అన్నింటా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కే దక్కుతున్నదన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే సతీశ్‌ను మారోమారు ఆశీర్వదించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు గూళ్ల రాజు, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, మాజీ కౌన్సిలర్ పచ్చిమట్ల ప్రతిభ, కూతాటి విజయభాస్కర్, బీఆర్ఎస్ నాయకులు పూదరి రవీందర్‌గౌడ్, ముప్పిడి రాజిరెడ్డి, డాకూరి భూపతిరెడ్డి, పెట్టుగడి కనకరాజు, గోనెల మధుకర్, మిల్కూరి రవీందర్, దొంతరబోయిన శ్రీనివాస్, చెన్నబోయిన దేవేందర్, నమిలికొండ రాజు, పెట్టుగడి కనకలక్ష్మి, ర్యాకం రేణుక, గుండెల్లి సునీత, ముద్రకోల సరిత పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

-ఎన్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి

హుస్నాబాద్, నవంబర్ 23 : హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని నేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి దండుగుల రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం హుస్నాబాద్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ వస్తే కరువు కాటకాలు, కటిక చీకట్లు కమ్ముకుంటాయని, బీజేపీ వస్తే మోటర్లకు మీటర్లు పెట్టి రైతుల నడ్డి విరుస్తారన్నారు. ఈ రెండు పార్టీలు ప్రజలకు మాయమాటలు చెప్పి పదవులు పొందాలని చూస్తున్నారన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంపై సంపూర్ణ అవగాహన ఉన్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఎమ్మెల్యే కావడం ఎంతో అవసరమన్నారు. సతీశ్‌కుమార్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నాయకులు సర్వర్‌పాషా, చిరంజీవి, ఇంతియాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 23 : మండలంలోని మీర్జాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల, పోతారం (ఎస్), మహ్మదాపూర్, పొట్లపల్లి, మీర్జాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలోనిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ విద్యార్థులకు ప్యాడ్లు అందజేశారు. తమ తల్లి జ్ఞాపకార్థం ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, మనీల, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోహెడలో బీఆర్ఎస్ ప్రచార జోరు

తీగలకుంటపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కొక్కుల కీర్తి

కోహెడ, నవంబర్ 23 : మండలంలో ఎంపీపీ కొక్కుల కీర్తి ఏఎంసీ చైర్‌పర్సన్ తిప్పారపు జ్యోతి కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమాల్లో నాయకులు వట్టిపెల్లి రవీందర్, మెతుకు లింగారెడ్డి పాల్గొన్నారు.

సతీశ్‌తోనే హుస్నాబాద్ అభివృద్ధి

కోహెడ, నవంబర్ 23 : హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీకుమార్ గెలుపును ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గవ్వ వంశీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో యువత విద్యార్థి సంఘ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సతీశ్‌కుమార్ తోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. దాదాపు రూ.1000 కోట్లకు పైగా నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, మండల యువత అధ్యక్షుడు జాలిగాం శంకర్, నాయకులు గోవిందు వెంకటేశం, వేల్పుల శంకర్, తోట రాజ్‌కుమార్ , ఒజ్జపల్లి శ్రీనివాస్, పోలవేని కుమారస్వామి, గోవిందు సురేశ్, కోనవేని బాలకిషన్ పాల్గొన్నారు.

కోహెడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గవ్వ వంశీధర్‌రెడ్డి

ప్రతిపక్షాల మాటలు నమ్మితే మోసపోతాం

రామవరంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ శ్రీనివాస్

అక్కన్నపేట, నవంబర్ 23 : మండలంలోని కుందన్‌వానిపల్లి, గండిపల్లి, మోత్కులపల్లి, చౌటపల్లి, కట్కూరు, గొల్లకుంట, గుబ్బడి, గౌరవెల్లి, జనగామ, బొడిగపల్లి, రామవరం గ్రామాల్లో గురువారం ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలిసి జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి బొట్టి పెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మితే మోసపోతామన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు వెల్లి శోభారాణి, ఏలేటి నిర్మల, రామవరం ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, సర్పంచులు దినేశ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రసమయికి మద్దతుగా ప్రచారం

కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు

బెజ్జంకి, నవంబర్ 23 : మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు మ్యానిఫెస్టోను వివరించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు మంత్రి హరీశ్‌రావు రోడ్ షో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మంత్రి హరీశ్‌రావు రోడ్‌షో నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి తెలిపారు. నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బహిరంగసభ నిర్వహించనున్నట్లు వివరించారు.

సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి

ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న డాక్టర్ మాధవి

హుస్నాబాద్, నవంబర్ 23 : హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పదేండ్ల పాటు నిర్విరామంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ మాధవి కోరారు. గురువారం పట్టణంలోని 14వ వార్డులో స్థానిక మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ తిరిగి మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినీదేవి, బోజు రమాదేవి, వాల సుప్రజ, బీఆర్ఎస్ నాయకుడు విజయభాస్కర్, అనిత పాల్గొన్నారు.